తొలిసంధ్య - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

- క్రీడలు
- సినిమా
- వినోదం
- సెలబ్రిటీలు
- ట్రెండింగ్
- జీవన శైలి

బుధవారం 7 అక్టోబర్ 2026 | ప్రతి క్రీడ.. ప్రతి కథ.. మీ కోసం.. | సంపుటి : 11 | సంచిక : 278

హర్మన్‌ప్రీత్ కౌర్ సంచలన నిర్ణయం



భారత మహిళల క్రికెట్లో కీలక పరిణామం జరిగింది. సుదీర్ఘకాలంగా మహిళల టీమ్ ఇండియా కెప్టెన్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వన్డే, టీ20, టెస్ట్ ఇలా అన్ని ఫార్మాట్లలో టీమ్ ఇండియా కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. కెప్టెన్సీకి వీడ్కోలు పలికినప్పటికీ ప్లేయర్‌గా తన ప్రయాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మంగళవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా భావోద్వేగ సందేశాన్ని అభిమానులతో పంచుకున్నారు.

ధిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా సౌరవ్ గంగూలీ



2027 ఐపీఎల్ సీజన్‌కు ముందు, భారత మాజీ కెప్టెన్ సారవ్ గంగూలీ ధిల్లీ క్యాపిటల్స్ జట్టుకు హెడ్ కోచ్‌గా నియమితులయ్యారు. 2019లోనే ఆ జట్టుకు ఆర్ష అడ్వైజర్‌గా పనిచేశారు. అనాటి నుంచే ఆ జట్టుతో గంగూలీకి అనుబంధం మొదలైంది.

మెస్సీ వీడ్కోలు ఆట



రెండు దశాబ్దాల పాటు తనదైన విన్యాసాలతో సాకర్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తన జాతీయ జట్టుకు వీడ్కోలు పలికేందుకు సమయం ఆసన్నమైంది. రెండున్నర నెలల క్రితం ముగిసిన ఫిఫా ప్రపంచకప్ తర్వాత గత ఆగస్టులో రిటైర్మెంట్ ప్రకటించిన ఈ లెజెండరీ ప్లేయర్.. తన దేశం తరఫున ఆఖరిసారి ఆడేందుకు సిద్ధమయ్యాడు. తన ఫేర్‌వెల్ మ్యాచ్‌ను అతడు వెనిస్‌తో ఆడనున్నాడు.



'అది నా బలహీనత కాదు



సెలబ్రిటీలు ఇడీవిన విపరీతమైన సోషల్ మీడియా ట్రోల్స్‌ను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే రణ్‌బీర్ కపూర్, కత్రినా కైఫ్, సల్మాన్ ఖాన్ భిన్న కారణాలతో ఈ ట్రోలింగ్‌కు గురికాగా ఇప్పుడు లేటెస్ట్‌గా యువ హీరోయిన్ రష్మిక సైతం ట్రోలింగ్ బారినపడారు. ఈ నేపథ్యంలో తనపై సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్‌పై స్టార్ హీరోయిన్ రష్మిక గట్టి కౌంటర్ ఇచ్చారు.

"ట్రోలింగ్ నా బలహీనత కాదు. నేను నన్ను నమ్ముకుంటాను.
- రష్మిక

'ప్రవహించే నీరు లాంటి వాళ్ళం - ఎక్కడైనా ఉండగలం'



చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'హనుమాన్ అంబే'. ఈ సినిమాను రూ.2 కోట్ల అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించారు. అయితే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీతో రూ.400+ కోట్ల వసూళ్లు రాబట్టి దేశవ్యాప్తంగా రికార్డులు స్పష్టించింది. అయితే ఇప్పుడు ఈ సినిమా తెలుగు ప్రక్రకుల మొందుకు రానుంది. అక్టోబరు 9న ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో విడుదల చేయనుంది.